నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 3 నవంబర్ 2025     9 పేజీలు

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# అర్బన్ బ్యాంక్ ఎన్నికలతో
# కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు








## - కరీంనగర్‌లో వెలిచాల వర్గం ఓటమితో కలకలం

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా అర్బన్ బ్యాంక్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీలో కొత్త కలకలం రేపాయి. ఈ ఎన్నికల్లో పార్టీ నేతల మధ్య తీవ్ర విభేదాలు బహిరంగమయ్యాయి. మంత్రుల మద్దతుతో బరిలో దిగినట్లు ప్రచారం జరిగిన వెలిచాల రాజేందర్ ప్యానెల్‌ను ఓడించి, కర్ర రాజశేఖర్ నేతృత్వంలోని మరో ప్యానెల్ విజయం సాధించడంతో, కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరింత ముదురుతోంది. ఇద్దరు నేతలు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే కావడం ప్రత్యేకతగా మారింది. ఈ ఎన్నికల్లో డిసిసి అధికారికంగా ఎవరికీ మద్దతు లేదని ప్రకటించినా, పార్టీ నేతలు తమతమ వర్గాలతో నడిచారు. అన్ని తానై వ్యవహరించిన వెలిచాల రాజేందర్, తన ప్యానెల్ పరాజయంతో తీవ్ర ఆత్మవిమర్శలో ఉన్నారని సమాచారం.

### అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో
# కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయం
## - వెలిచాల ప్యానెల్ ఓటమి

సూర్య కరీంనగర్

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో మాజీ ఛైర్మన్ కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా మూడు వర్గాలుగా చీలిపోయి సొంత పార్టీలోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న నేపథ్యంలో జరిగిన ఈ ఎన్నికలు, పార్టీ లోపలి శక్తి సమీకరణాలకు పరీక్షగా నిలిచాయి. చివరికి కర్ర రాజ శేఖర్ వర్గం విజయదుందుభి మోగించి ప్రత్యర్థులకు గట్టి షాక్ ఇచ్చింది. డిసిసి అధికారికంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రమేయం లేదని స్పష్టం చేసినప్పటికీ, వెలిచాల రాజేందర్ రావు తన సొంత ప్యానెల్‌ను సిద్ధం చేసి బరిలో దింపడం, చివరికి ఓటమి పాలవడం (మిగతా 2లో)





# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
## - రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - ఎమ్మెల్యే విజయరమణ రావు



సూర్య - సుల్తానాబాద్

తుఫాను ప్రభావం వల్ల కురిసిన వర్షాలకు గాను పంటలు కోల్పోయి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం మండలంలోని గర్రెపల్లి, ఐత రాజుపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయ కులతో ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు (మిగతా 2లో)

# స్లాట్ విధానంతోనే పత్తి కొనుగోళ్లు సద్వినియోగం చేసుకోవాలి
## - మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

సూర్య, ఇల్లంతకుంట

2లో



# సెంటినరీ కాలనీ-గోదావరిఖని కారిడార్ రోడ్డు "రాత" మారేదెన్నడు!

## -10 ఏళ్లుగా పట్టించుకోని సింగరేణి తల్లి -ప్రయాణికులకు, కార్మికులకు ప్రతిరోజు "నరకమే"

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ వయా 8వ కాలనీ(పోతన కాలనీ) నుంచి గోదావరిఖని వరకు నిర్మించిన కారిడార్ తారు రోడ్డు అధ్వానంగా మారింది. ఆర్జీ-1,2,3 డివిజన్ ల ను కలుపుతూ బొగ్గు గనులకు అనుసంధానం లేకుండా సింగరేణి యాజమాన్యం ఈ రోడ్డు నిర్మించింది. గతంలో బొగ్గు గనులను అనుసంధానం చేస్తూ తారు రోడ్లు ఉండేవి. ఈ క్రమంలో ఓపెన్ కాస్ట్ ల విస్తరణ మూలంగా సంవత్సరానికి ఒక్కసారి రోడ్లు మారుతు ఉండేవి. ఈ క్రమంలో అప్పటి అధికారులు ప్రత్యేకంగా బొగ్గు గనులకు అనుసంధానం లేకుండా "కారిడార్ రోడ్డు" నిర్మించారు. సెంటినరీ కాలనీ వయా పోతన కాలనీ మీదుగా గోదావరిఖని వరకు సుమారు 20 కిలోమీటర్ల దూరం వరకు ఈ రోడ్డు వేశారు. 10 సంవత్సరాలకు పైగా దాటిన ఈ రోడ్డును తిరిగి వేయలేదు. దీంతో మరమ్మత్తులు లేక ఎగుడు దిగుడు గా రోడ్డు మారిపోయింది. ఎక్కడ చూసినా గుంతల మాయమయింది. ప్యాచ్ లీకులతో రోడ్డు కానవస్తుంది. రోడ్డు మీద ప్రయాణించాలంటే ప్రాణాలు చేతబూని ప్రయాణించాల్సిందే. ఈ రోడ్డు మీద ద్విచక్ర వాహనదారులైన, బస్సులు, ఆటోలు, కారులో వెళ్లే వారైనా కచ్చితంగా నడుము నొప్పి కొని తెచ్చుకోవడం జరుగుతుంది.



**- సింగరేణి యాజమాన్యం ఎందుకు స్పందించడం లేదు!**

సింగరేణి యాజమాన్యం కోట్లాది రూపాయల లాభాలు గడిస్తుంది. కార్మికుల సంక్షేమం లో భాగమైన "కారిడార్ రోడ్డు" తిరిగి ప్రశ్న గా నిలుస్తుంది. 10 సంవత్సరాల పైబడి రోడ్డు తిరిగి నిర్మాణంలో జాప్యంపై కార్మికవర్గం ఆగ్రహం వెళ్లబుచ్చుతుంది. రోడ్డు మరమ్మత్తులు



సరిగ్గా లేవంటే, ఎక్కడ రోడ్డు సేఫ్టీ బోర్డులు, సూచికలు లేవు. స్పీడ్ బ్రేకర్ లు వేసిన అవి కాస్తా దగ్గరకు వచ్చే వరకు కానరావు. రోడ్డుకు ఇరుపక్కల తుమ్మలు, పిచ్చిమొక్కలు తీసేది ఉండదు. రోడ్డుకు ఇరుపక్కల మొరం పోసి, రోడ్డు కొద్దిగా వెడల్పు చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా కార్మిక సంక్షేమం కోరే సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, మోకాళ్ళ తిరుమల రావు లు రోడ్డు తిరిగి నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### ప్రతిరోజు నరకమే:-

**-ఎడ్ల తిరుపతి, సింగరేణి ఉద్యోగి**



సెంటినరీ కాలనీ-గోదావరిఖని రోడ్డుపై ప్రయాణించడం ప్రతిరోజు నరకమే. ద్విచక్ర వాహనాలపై వెళ్ళితే ఇక అంతే సంగతులు. సింగరేణి ఎందుకు పట్టించుకోవడం లేదు. ఇంత నిర్లక్ష్యమా.

### రోడ్డుపై ప్రయాణించాలంటే భయమేస్తుంది:-

**-మల్లిఖార్జున్ డొక్కు, సింగరేణి ఉద్యోగి**



గోదావరిఖని-సెంటినరీ కాలనీ కారిడార్ తారు రోడ్డుపై ప్రయాణించాలంటే భయమేస్తుంది. బిక్కి... బిక్కిమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నాం. నిధులు కేటాయించాలి. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలి.

### తక్షణమే నిధులు కేటాయించాలి:-

**-తోట మొండయ్య, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి**



సింగరేణి యాజమాన్యం తక్షణమే నిధులు కేటాయించాలి. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ప్రకటించే యాజమాన్యం ఈ విషయంలో చొరవ ఎందుకు చూపడం లేదు. 10 ఏళ్ళుగా ఈ రోడ్డు పై ఇదే తంతు అయితే ఎలా...?

# అర్బన్ బ్యాంక్ ఎన్నికలతో కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఆయనకు, ఈ ఓటమి భవిష్యత్తులో రాజకీయంగా ఇబ్బందులు తలెత్తించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.డిసిసి అధ్యక్ష పదవి, కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి బాధ్యతలపై వెలిచాల రాజేందర్ ఆశలు పెట్టుకున్నా, ఈ ఓటమి ఆయనకు ప్రతికూలంగా మారే అవకాశముందని నేతలు అంచ నా వేస్తున్నారు. "ఒకే పార్టీకి చెందిన నేతలు పరస్పరం పోటీ పడటం, మంత్రుల మద్దతు ప్రచారం జరగడం, చివరికి అధికార వర్గం ఓటమి చెందడం ఎ ఇవన్నీ కాంగ్రెస్‌లోని అసమన్వయానికి నిదర్శనం" అని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు వ్యాఖ్యాని స్తున్నారు.అర్బన్ బ్యాంక్ ఎన్నికలు కేవలం సహకార సంస్థ ఎన్నికలే కాకుండా, కాంగ్రెస్ భవిష్యత్తు అంతర్గత శక్తి సమీకరణాల పరీక్షగా మారాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎన్నికల తర్వాత పార్టీ లోపల ముసాయిదా వర్గపోరాటం మరింత తెరపైకి రావచ్చని సూచనలు కనిపిస్తున్నాయి.




## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దూమాల గ్రామానికి చెందిన జాలపల్లి అంజయ్య (38) అనే యువకుడు పెయింటర్ సమీపంలోని పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కోసం వెళ్తుండగా, ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సు కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ శివారులో బైక్ ను ఢీ కొట్టగా అంజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు . విషయం తెలుసుకున్న ఎస్ఐ రాహుల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి తొమ్మిది నెలల క్రితమే సుస్మిత అనే మహిళతో వివాహితం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంజయ్య మృతితో దూమాలలో విషాదం నెలకొంది.

## కనుల పండువగా శ్రీవారి కల్యాణం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ద్వితీయ దినమన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు వైదిక నిర్వాహణలో వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు పాల్గొని శ్రీవారి కల్యాణాన్ని తిలకించారు. స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం అన్న అన్ని ప్రారంభించారు. అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి సేవ అనే రెండింటినీ సమానమైన భావంతో ఉన్నతంగా నిలబెట్టే ఆచరణలో భాగంగాకళ్యాణోత్సవానికి విచ్చేసి భక్తులు గ్రామ మండల ప్రజలు పాల్గొన్నారు భక్తులందరికీ స్వయంగా ముందుకు వచ్చి అన్నదాతలుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయం

(మొదటి పేజి తరువాయి)

పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 12 డైరెక్టర్ స్థానాలకు 56 మంది పోటీ పడగా, కర్ర రాజశేఖర్ ప్యానెల్ 9 స్థానాలు కైవసం చేసుకుంది. పోలింగ్ శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగి, ఓట్ల లెక్కింపు ఆదివారం వరకు కొనసాగింది.గడ్డం విలాస్ రెడ్డి ప్యానెల్ నుండి ఒక్క అభ్యర్థి కూడా గెలవలేదు. వెలిచాల రాజేందర్ రావు ప్యానెల్ నుండి కేవలం ఇద్దరే విజయాన్ని సాధించారు.కర్ర రాజశేఖర్ ప్యానెల్ తరపున టి. వీరారెడ్డి, బాశెట్టి కిషన్ దేశవేదం, బండ ప్రశాంత్ దీపక్, బొమ్మరాతి సాయికృష్ణ, సరిల్ల రతన్ రాజు, ముద్దసాని శ్వేత, వరాల జ్యోతి విజయం సాధించి నారు.వెలిచాల రాజేందర్ రావు నిర్మల భరోసా ప్యానెల్ నుండి అనురాసు కుమార్, ఉయ్యాల ఆనందం గెలిచారు. అలాగే ప్యానెల్‌కు సంబంధం లేకుండా కన్న సాయి విజయం సాధించారు.సోమవారం జరగనున్న సమావేశంలో చైర్మన్ ఎన్నిక జరగనుంది. కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయంతో చైర్మన్‌గా కర్ర రాజశేఖర్ ఎన్నిక లాంఛనమేనని భావిస్తున్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని, . నష్టాలను అంచనా వేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు.. ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. రైతులు కూడా వడ్లను ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేట్టు చూడాలని కోరారు. వడ్లను అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, కాంగ్రెస్ నాయకులు కళ్ళేపల్లి జానీ, పడాల అజయ్ గౌడ్, పులి వెంకటేశం, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు

## స్లాట్ విధానంతోనే పత్తి కొనుగోళ్లు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య. ఇల్లంతకుంట.**

స్లాట్ విధానంలోనే పత్తి కొనుగోలు జరుగుతున్నాయని,ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఇల్లంతకుంట మండలం లోని తాళ్లపల్లి పత్తి మిల్లు లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాటా డుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) స్లాట్ బుకింగ్ విధానం ద్వారానే పత్తి కొనుగోలు చేపడుతున్నదని అన్నారు. పత్తి కొనుగోళ్లలో అక్రమాలను నివారించేందుకు సీసీఐ ఈ కొత్త విధానం ప్రవేశపెట్టి ందని,కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన విధంగా కాకుండా ముందస్తుగా సిసిఐ, వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సమయానికి మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావాలని రైతులకు సూచించారు. స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన అవస్థ తప్పుతుందని తెలిపారు. ఈ ఏడాది పత్తికి మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110గా ప్రభుత్వం ప్రకటించిందని, సీసీఐ మార్గదర్శకాల మేరకు పత్తిలో తేమ శాతం, నాణ్యత ఉంటే గరిష్ఠ ధర దక్కుతుందన్నారు. పత్తిని మధ్య దళారులకు విక్రయించి మోస పోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలకు మాత్రమే తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు సుదగోని తిరుపతి గౌడ్, మచ్చ రాజేశం, అయ్యన్నగారి సత్తవ్వ, సురేందర్ రెడ్డి, ఏఎంసి కార్యదర్శి హరినాథ్,నాయకులు పసుల వెంకటి,ఎలుక రామస్వామీ, సంజీవ్, మామిడి (బుల్లెట్)రాజు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 3 నవంబర్ 2025



# శ్రీ మైసమ్మతల్లి వారోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ మైసమ్మ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పాత బస్టాండ్‌లోని మైసమ్మ దేవాలయంలో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో తెల్లవారుజామున ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,పూల హారాలు,నైవేద్యాలు,కానుకల ను సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ మైసమ్మ తల్లి కృపతో సిరిసిల్ల పట్టణం ఎల్లప్పుడు శాంతి,సమృద్ధి, సౌభాగ్యాలతో ముందుకు సాగాలని మనసారా కోరారు. అమ్మవారి వార్షికోత్సవం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని,ప్రతి భక్తుని హృదయంలో సేవా భావం, సామాజిక బాధ్యతలు పెంచేదని అన్నారు. మన పూర్వీకుల సంస్కృతి,సంప్రదాయాల్ని నేటి తరం కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయ



వంతంగా నిర్వహించిన దేవాలయ కమిటీ సభ్యులకు, సేవాదారులకు,భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఎర్రవెల్లి దేవేందర్ రావు దంపతులు,వడ్లకొండ దేవదాస్,వడ్నాల శేఖర్ బాబు,వడ్లకొండ వెంకట సాయి,వెలిశాల అభినవ్, బుర్ర శ్రీధర్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



# రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య. ఇల్లంతకుంట**

రైతులు అధైర్యపడవద్దు, రైతులకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండలం లో రెండు చోట్ల సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొంథే తుపాను ప్రభావంతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కటింగ్ లేకుండా తూకం వేస్తుందని తెలిపారు. దాన్యం కొనుగోలు చేసిన 24oగంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. కొనుగోలు కేంద్రాల్లో



రైతులకానుగుణంగా ప్రభుత్వం అన్నీ విధాలా చర్యలు చేపట్టిందని, రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని మద్దతు ధర పొంది అభివృద్ధి చెందాలని కోరారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటరమణా రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రసాద్, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

**- ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే భవిష్యత్ పోరాటాలకు సిద్ధపడతామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షునిగా వెంగళ శ్రీనివాస్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని వారి త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో పోరాడిన వాళ్లంతా



కనుమరుగాయ్యారని,ఉద్యమం చేయనివాళ్లంతా భోగాలు అనుభవిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల ను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం,ఇంటి కొక ఉద్యోగం,ప్రభుత్వ పథకాలలో 20% ఉద్యమకారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే భవిష్యత్ పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి,జగన్ యాదవ్,గుజ్జే దత్తాద్రి, కందుకూరి రామా గౌడ్,కొక్కుల ఆంజనేయులు, కొమ్మరాజుల ఐలయ్య,భాస్కర్,పటోళ్ల సురేందర్ రెడ్డి,జానకి రెడ్డి,జగన్ యాదవ్,వీరస్వామి, రజనీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారిపై బిజెపి నాయకుల ఆందోళన

**- కామారెడ్డి సిద్దిపేట రహదారిపై బైఠాయించి నిరసన**

**- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

**- సీఎం దిష్టిబొమ్మ దగ్ధంకి యత్నం**

**సూర్య గంభీరావుపేట**

ప్రధాన రహదారిపై బైఠాయించి బిజెపి నాయకులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నాయకులు నినాదాలు చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కామారెడ్డి - సిద్దిపేట ప్రధాన రహదారిపై బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి బైఠాయించి ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి బీజేపీ నాయకులు రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కూడా రమేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, నాయకులు సర్వోత్తమ్ సత్యం చంద్రం యాదవ్ శ్రీనివాస్ రమేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# డయాబెటిస్‌పై అవగాహన

**సూర్య సిరిసిల్ల టౌన్**




లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో డయాబెటిస్ పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు కె.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ వారు శ్రీనగర్ కాలనీ వాసులకు ఉచిత షుగర్ టెస్టులు నిర్వహించి అవగాహన కల్పించ డం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వైద్య శివప్రసాద్,దుర్గాప్రసాద్,లైన్స్ క్లబ్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**- నిందితుల రిమాండ్ - ఎస్సై రమాకాంత్**

**సూర్య బోయినపల్లి**




ఆదివారం ఉదయం బోయినపల్లి మండలం విలాసాగర్ కూర్మ సంఘం భవనం వద్ద టిప్పర్‌లో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న కరీంనగర్‌కి చెందిన టిప్పర్ డ్రైవర్‌ను, అట్టి ఇసుక రవాణా చేయ మని చెప్పిన టిప్పర్ యజమానిలపై చట్ట ప్రకారం డ్రైవర్ దూరశేటి శ్రీనివాస్, యజమాని అవుదారి రవీందర్‌ల ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునుని ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# గ్రామ శాఖా అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య బోయినిపల్లి**



మండలం బూరుగుపల్లి గ్రామ శాఖా అధ్యక్షులు పెరుక మహేష్ తండ్రి పెరుక లచ్చయ్య ఈ రోజు అనారోగ్యంతో చనిపోగా, మృతునికి పూలమాల వేసి నివాళులర్పించిన, మృతికి గల కారణం తెలుసుకొని, వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ ఎంపీటీసీ మమత-సుజన్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్, నాయకులు ముగ్ధం రవి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏకతాటిపైకి జానపద నిర్మాతలు

**- వేములవాడలో ఫోక్ యూట్యూబ్ నిర్మాతల సమావేశం**

**- సమస్యల పరిష్కారానికి హడక్ కమిటీ ఏర్పాటు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం తెలంగాణ ఫోక్ యూట్యూబ్ నిర్మాతల సంఘం సమావేశం ఘనంగా నిర్వహించారు. వేములవాడకు చెందిన నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ఫోక్ యూట్యూబ్ నిర్మాతలు హాజరయ్యారు.సమావేశంలో నాయకులు మాట్లాడుతూ యూట్యూబ్ జానపద నిర్మాతలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నిర్మాతలను ఒకే వేదికపైకి తీసుకురావడం లక్ష్యంగా సంఘం ఏర్పాటు కోసం హడక్ కమిటీని నియమించినట్లు వెల్లడించారు.ఫోక్ నిర్మాతల హక్కులు, ఆదాయ స్థిరత్వం, ప్రతిభకు సరైన గుర్తింపు, యూట్యూబ్ మార్గదర్శకాల్లో వచ్చే మార్పులతో ఎదురవుతున్న ఇబ్బందులపై సంఘం బలమైన స్వరం కావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. నిర్మాతలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ కొత్త సంఘం కీలక పాత్ర పోషించనుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజ నరేంద్ర, మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ),జెడీ సుమన్, రంగన్న, భోగి అశోక్, మహమ్మద్ రఫీ, రంగు వెంకటేష్ గౌడ్, జోగుల వెంకటేష్, కత్తి మహేష్,నాగలక్ష్మి, పి ఎల్ రెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, డాక్టర్ నరేష్,సంటి రాజేందర్, సంతోష్, గంగా శ్రీకాంత్, భాను, హరీష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 3 నవంబర్ 2025 4


### పీడిత వర్గాల ఆత్మగౌరవం
# ఆకాశమంతా ఎత్తుకు నిలబెట్టిన గొప్ప మేధావి అంబేద్కర్
### - డా. సిరికొండ రవి శంకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
పీడిత వర్గాల ఆత్మగౌరవం ఆకాశమంతాఎత్తుకు నిలబెట్టిన గొప్ప మేధావి బి ఆర్ అంబేదర్ అని ప్రముఖ వైద్య నిపుణులు డా. సిరికొండ రవి శంకర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని



కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథి డా. రవి శంకర్ జగిత్యాల జిల్లా ప్రకటన జరుగక మునుపే జగిత్యాలలో మెడికల్ కాలేజ్ కావాలని మెడికల్ కాలేజ్ సాధన అవగాహన కార్యక్రమం సొంతంగా జిల్లా మొత్తం ఊరు వాడ తిరిగారు. కొత్త జిల్లాల్లో ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రకటనలో భాగంగా జగిత్యాలకు ప్రకటించారని గుర్తు చేశారు. ముఖ్య అతిథి రవి శంకర్ మాట్లాడుతూ భారత సమాజంలో కుల వివక్ష అనే మహమ్మారి భారీ నుంచి నేనున్నా అనే వెలుగు ఈరోజు వరకు కూడా మండే సూర్యునిలా ప్రసారింపచేసిన గొప్ప లౌకిక మానవతావాది అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టి పూలు పత్రిక సంపాదకులు,ఆనంతుల కాంతా రావు ఎడిటర్ తెలంగాణ శక్తి,పులి గోవర్దన్ బరిసే కళావేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షులు, కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,కూర్మాచలం ఉమా మహేష్ న్యాయవాది,కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం,బొల్లం ప్రభాకర్,దుమాల గంగాధర్, నల్ల విజయ్, దాసండ్ల కమలాకర్, చింతకుంట్ల గంగాధర్, మద్దెల రవి, లక్కం సురేష్,నక్క రవి, సంకె మహేష్,జక్కుల నర్సయ్య, తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నామస్మరణ

**సూర్య, గొల్లపల్లి**
జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం ఆవుల సత్యం మాజీ వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా రేవెల్ల రవీందర్ బంసెఫ్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి మండలం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోను ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ నామస్మరణ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ రెవెల్లి రవీందర్ బంసెఫ్ జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను సభ్యులు అందరి చేత చదివి వినిపించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరు చదవాలని దాన్ని అర్థం చేసుకోవాలని,పాటించాలని సూచించారు. రాజ్యాంగ పీఠిక భారత రాజ్యానికి ఆత్మ వంటిదని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దలతో పాటు పిల్లలందరూ పాల్గొనే విధంగా పెద్దలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు ఆవుల సత్యంకి, హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రా తిరుపతి, అధ్యాపకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హనుమండ్లు, కచ్చు కొమురయ్య,అడ్వొకెట్ చిర్ర దిలీప్,మారం రాజశేఖర్, తాజా మాజీ ఉపసర్పంచ్ శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, పర్లపెల్లి నరేందర్, చెవులమద్ది గంగాధర్, జంగిలి ఎల్లయ్య, జైరిపోతుల నరేష్, ఎరవేణి కన్ను,భోజనపు శ్రీనివాస్, రాజలింగు, గంగయ్య, దావుల రాకేష్ కుమార్, సరసాని అనిల్ రెడ్డి,గంగాధర మధుసూదన్, తూర్పాటి అంజి, జంగిలి శ్రీనివాస్, కొండయ్య, రాజలింగు, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాసం దాతల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల**
జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంప్ లో వాల్మీకి ఆవాసం సేవాభారతి ఆధ్వర్యంలో గ్రామీణ దాతల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక మంది దాతలు పాల్గొని ఆవాసం గురించి వారి యొక్క అభిప్రాయాలు తెలియజేస్తూ తాము సైతం వాల్మీకి ఆవాసానికి చేయూతనిస్తామని దాతలు తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రాంత సేవా భారతి సంఘటన కార్యదర్శి వాసుజీ మాట్లాడుతూ సేవ అనేది సహజంగానే మన జీవన విధానంలో ఒక భాగంగా ఉందన్నారు. సేవకు సంబంధించిన అనేక చారిత్రక ఆధారాలు మన పురాణాలలో ఉన్నవనీ, యోగ జ్ఞానము నాగరికతతో పాటు సేవా భావాన్ని ప్రపంచానికి అందించినది భారతదేశం అని అన్నారు. మానవ సేవయే మాధవసేవ అని వాల్మీకి ఆవాసానికి సేవలందిస్తున్న ఆవాస ఆత్మీయులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మీలాంటి సేవా తత్పరత, దాతృత్వ భావన



కలిగిన దాతల సహకారంతో ఆవాసం నిర్వహించబడుతుందన్నారు. దాతలు చూపిస్తున్న ఆత్మీయత ప్రేమకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్ జీ, ఆవాస అధ్యక్షులు జిడిగె పురుషోత్తం, కార్యదర్శి నందేల్లి మదన్ మోహన్ రావు, క్షేత్ర సేవాభారతి ఆవాసాల ప్రముఖ్ బూరుగుల రామాచారి, ఆవాస కమిటీ సభ్యులు చిత్తారి మధుకర్, గుండ సురేష్, డా.గుండేటి ధనంజయ, గౌరిశెట్టి హరీష్, తుంగురి సురేష్, వెంకటేశ్వర్ రావు, భెక్కం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము,



ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ & ఛైర్మన్ వద్ద గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,భారతాల రాజ సాగర్, వద్ద గట్ట గోపి, స్వాతి, చెన్నూరి శ్రీధర్- సరోజన, జోగ రమేష్-లత, ప్రవీణ్, తోట ప్రసాద్, గంగాధర్, అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన మెకానిక్ యూనియన్ కార్యవర్గం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ ఆటోమొబైల్ మెకానిక్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్బర్ హుస్సేన్, మాజీ అధ్యక్షులు ప్రభాకర్, చారి, అజీజ్, శివ, కిషోర్, దేవయ్య, ఎండి రజియొద్దీన్, Ch. రమేష్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరిగేల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా అరిగేల విజయ్, క్యాషియర్‌గా చిత్తరి శంకర్, రైటర్‌గా మాటిశెట్టి సతీష్ గెలుపొందారు. నూతన కార్యవర్గాన్ని గ్రామ ప్రముఖులు అంకం శ్రీనివాస్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ సభ్యులందరూ ఏకతాటిపై నిలిచి నూతన కార్యవర్గానికి సహకరిస్తూ మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తాయి

**- జగిత్యాలలో 10 ఎకరాల్లో నూతన స్టేడియం మంజూరుకు కృషి**
**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**
జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో గిరీష్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2025 కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పాల్గొని ట్రోఫీ ఆవిష్కరణ చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తాయి అన్నారు.జగిత్యాలలో 10 ఎకరాల్లో నూతన స్టేడియం మంజూరుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, స్వప్న గిరీష్, జలందర్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ భిక్షపతి, విఘ్నేష్, 10tv జర్నలిస్ట్ జహీర్, స్పాన్సర్లు శ్రీచైతన్య కళాశాల కరస్పాండెంట్ రాజేందర్,రౌతు గంగారెడ్డి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## 20 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**సూర్య జగిత్యాల**
జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో



జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 20 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్, నాయకులు అడ్వకేట్ శ్రీరాములు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,సత్తి రెడ్డి, శ్రీరామ్ భిక్షపతి, మాజీ కౌన్సిలర్ క్యాదసు నవీన్, చంద్ర మౌళి, తిరుపతి గౌడ్, ఆసుపత్రిసిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 3 నవంబర్ 2025 5

# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- ఎస్ టి యూ టి ఎస్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఎస్ టి యూ టి ఎస్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని పెద్దకల్వల ఐఎంఏ భవన్లో ఎస్.టి. యు పెద్దపెల్లి జిల్లా శాఖ అధ్యక్షులు మేరుగు సతీష్ అధ్యక్షతన జరిగిన ఎస్.టి.యు పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య మాట్లాడుతూ సంఘాల ప్రాతినిధ్యం మేరకు ప్రతి నెలా 700 కోట్ల బకాయిలు చెల్లించడం సంతోషకరమైన ప్పటికీ బకాయిలు పెద్ద మొత్తంలో ఉండడంతో ఈ చెల్లింపులు ఎవరికీ సరిపోవడం లేదని కాబట్టి ప్రతినెల కనీసం 2000 కోట్ల రూపాయ లు బకాయిల చెల్లింపులకు విడుదల చేయాలని అన్నారు . రిటైర్ అయిన ఉపాధ్యాయులు తీవ్ర




ఇబ్బందులకు గురవుతున్నారని వారి బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని అన్నారు. డి ఏ బకాయిలు సిపిఎస్ ఉపాధ్యాయులకు వాయిదాల రూపంలో చెల్లించడం సరికాదని అన్నారు. కౌన్సిల్ సమావేశం అనంతరం పెద్దపెల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలలో ఎస్ టి యూ పెద్దపెల్లి జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా నడిపెల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మేరుగు సతీష్, ఆర్థిక కార్యదర్శిగా జి మాధవాచారి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా మం దల శ్రీకాంత్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా బోగె చంద్రశేఖర్, సయ్యద్ ఫయాజుద్దీన్, ఉపా ధ్యక్షులుగా శేషాద్రి, అడిషనల్ జనరల్ సెక్ర టరీలుగా తోటరాజు, కిన్నెర శ్రీనివాస్, కార్యద ర్శులుగా బడుగు నగేష్, కె.శ్రవణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్ని కల అధికా రిగా ఎస్టీయూ సిరిసిల్ల అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ వ్యవహరించగా, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి సాన కిషన్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్ట వేడుకలు

**- విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్ట సమీపంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. ఉదయం నుండి మంగళ తోరణములు మంగళ వాయిద్య ప్రభాతభేరి గోపూజ తీర్థనయనం, మహాగణపతి పూజ, యంత్రాభిషేక అనుష్టానములు శ్రీ చక్రార్చన సహస్ర లింగార్చన సహస్ర కలశ ఆవాహన పూజ అర్చనలు, చండీ హెూమము, సర్వదేవ తార్చనలు, మూర్తి హెూమములు, అష్టోత్తర శత కలచ పోషధీ మహాస్నపనం, మహా నైవేద్యము మంత్రపుష్ప మంగళ నీరాజనములు యాగశాల నిత్యార్చనలు మూలమంత్ర హవణములు, ముత్తైదువులు కన్యలచే అష్టలక్ష్మి



కుంకు మార్చనలు, నూతన విగ్రహాలకు దాన్యాధివాస, పుష్పాదివాస, ఫలాదివాస, ధనాదివాస, వస్త్రాధి వాసాది, పంచ శయ్యధివా సములు, దీపోత్స వము, మహా నైవేద్య మంత్రపుష్ప మంగళ నీరాజనములు తీర్థ ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. విగ్రహ ప్రతిష్ట వేద పండితులు ఎస్ చంద్రమౌళి గురు స్వామి, చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురు స్వామి, వెల్గటూర్ ప్రసాదచార్య సిద్ధాంతి, కందుకూరి ఈశ్వర చార్యులు తదితరులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వ దించారు. అయ్యప్ప సేవా సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, నాయకులు బంగారు రమేష్, మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య తదితరులు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల భక్తులు, మహిళలు, అయ్యప్ప స్వామి మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## పారదర్శక పద్ధతి ఆవలంబిస్తే అవినీతి కట్టడి చేయవచ్చు

**-సింగరేణి మాజీ డైరెక్టర్(పర్సనల్) జి.ఎస్.జి.అయ్యంగార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా త్రిపుర రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సింగరేణి మాజీ డైరెక్టర్(పర్సనల్) జి.ఎస్.జి అయ్యంగార్ మాట్లాడుతూ.. సంస్థ అవసరాలకు కొనుగోలు చేసే ప్రతి వస్తువు




విషయంలో పారదర్శక పద్ధతిని అవలంబిస్తే అవినీతిని కట్టడి చేయొచ్చన్నారు. ఈ ప్రొక్యూర్మెంట్ ను ప్రతీ సంస్థలోనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు. అలాగే తన వృత్తి జీవితంలో ఎదురైన పలు సవాళ్లను, వాటిపై తాను స్పందించి పరిష్కరించిన వివరాలను కూలంకశంగా వివరించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ అధ్యక్షత వహించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్, జిఎం(కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## నార్మల్ 'డెలివరీ' చేయించిన 108 సిబ్బంది

**-పురుడు పోసారు...పండంటి ఆడబిడ్డకు జన్మ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గోవిందుల మౌనిక (28) మహిళకు పురిటి నొప్పులు ప్రారంభం రావడంతో కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించారు. హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగానే మహిళకు పురిటి నొప్పులు తీవ్రతరం



కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి వారి గృహంలోని డెలివరీ నిర్వహించడం జరిగింది. మా మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి,బిడ్డలను తదుపరి చికిత్స నిమిత్తం పెద్దపల్లి లోని మాత శిశు ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ మామిడి సంపత్ లకు మాతా శిశు ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**సూర్య ధర్మారం**



రైతులు తాము పండించిన వరి ధాన్యన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మేడారం సింగిల్ విండో అద్వర్యంలో నిర్వహిస్తున్న దొంగతుర్తి .రచ్చపెల్లి .కిలావనపర్తి .రామయ్య పల్లె . బుచ్చయ్య పల్లె . కానం పెల్లి . నర్సింలపల్లె .గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రూపుల నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యం క్వింటలకు ఏ గ్రేడు రూ. 2389. సాధారణ రకం వారిదాన్యానికి రూ .2369 అందిస్తామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ సమంతుల రాయమల్లు. దిటి శ్రీనివాస్. దేవి రమణ. ఏ ఎం సి వైస్ ఛైర్మెన్ అరిగే లింగయ్య. బొల్లి స్వామి. రైతులు పాల్గొన్నారు.

## ఒర్రెపై గండిని పూడ్చిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామ శివారులో గల నక్కల ఒర్రె పైన గల వంతెన వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండిపడి కోట్టుకపోయి దెబ్బతింది. దీంతో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానిక



కాంగ్రెస్ నాయకులు ఓర్రే వద్ద గండిని పూడ్చాలని ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ దృష్టికి తీసుకు పోయారు. వెంటనే ప్రజల సౌకర్యార్థం గండిలో మొరం పోసి మరమ్మతు చేపట్టాలని సూచించగా స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య ఆదివారం మొరంపోసి చదును చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ స్థానిక నాయకులు గాజన వేన సదయ్యలకు గ్రామస్తులు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన రామచంద్ర సురేందర్(48) శనివారం రాత్రి సమయంలో నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో, ఎండి షబ్బీర్ అను వ్యక్తి కారును నిర్లక్ష్య వైఖరితో, అతి వేగంగా నడుపుతూ సురేందర్ ను ఢీకొనగా అతని తలకు తీవ్ర గాయలు అయ్యాయి. అటుగా వెళుతున్న స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలుపగా చికిత్స కోసం కరీంనగర్ హాస్పిటల్ తరలించగా, మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కు తరలించి చికిత్స కొనసాగిస్తుండగా మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## నల్ల బంగారమే...నా దైవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కోలిండియా ఫౌండేషన్ డే సందర్భంగా ఒక కార్మికుడు నల్ల బంగారం ( బొగ్గు) కి పూజ చేస్తున్నారు. ఎందుకంటే నా కుటుంబం ఈ రోజు ఇలా సంతోషంగా



ఉందంటే ఆ తల్లి అన్ని ఇచ్చింది..అందుకే దైవంగా భావిస్తు పూజ చేస్తున్నాను.

# కొనుగోళ్లు చేపట్టి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

## - రైతులకు న్యాయం చేకూర్చే విధంగా సర్వే నివేదికను త్వరగా కేంద్రానికి పంపాలి

## - నష్టపోయిన పంటలను సర్వే చేయడంలో నిర్లక్ష్యం

**సూర్య చిగురుమామిడి**


చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లర్లకు తరలించాలని,ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం చెప్పే మాటలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,మాజీ సింగిల్ విండో చైర్మన్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు.ఆదివారం చిగురు మామిడి మండలం గునుకులపల్లె గ్రామంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను రాంగోపాల్ రెడ్డి సందర్శించి, రైతులతో మాట్లాడారు.భారీ వర్షాలకు సెంటర్ లో వరి ధాన్యం మొలకలు ఎత్తి రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టిం



చుకోకపోవడం బాధాకరమన్నారు.మరో తుఫాను వచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ కొను గోలు సెంటర్ల వద్ద ఉన్న ధాన్యాన్ని తూకం వేసి మిల్లు లకు తరలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండి పడ్డారు.భారీ వర్షాలకు నష్టపోయిన రైతాం గాన్ని సర్వే చేసి ఆదుకోవడంలో చేతులు దులుపుకునే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. నష్టపోయిన ప్రతి రైతు కుటుం బాన్ని ఆదుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని,వెంటనే సర్వే చేసి అట్టి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ముందుకు వస్తుం దన్నారు. ఇప్పటికే రైతులకు చాలా నష్టం జరిగిందని మరోసారి నష్టం జరగకుండా ఉండాలంటే యుద్ధ ప్రాతిపదికన తడిసిన ధాన్యా న్ని తూకం వేసి మిల్లర్లకు తరలించాలని రాంగో పాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు బరిగెల మోహన్, గూళ్ల రాజు,బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కూన పోచయ్య,రైతు సంఘం నాయకులు కాంతల శ్రీనివాస్ రెడ్డి,కూన ముత్తయ్య,బజారు రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి,అల్వాల శ్రీనివాస్ రెడ్డి,కూన భూమయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## సరోజినీ దేవికి అపూర్వ వీడ్కోలు


**సూర్య, హుజురాబాద్**



ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో కృషి చేసి, ఎందరినో ప్రయోజకులను చేసి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు కొల్ల సరోజినీ దేవికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు అందించారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో కనుకుల గిద్దె గ్రామ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి పదవీ విరమణ పొందిన కొల్ల సరోజినీ దేవి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె బోధనల వల్ల తాము ప్రయోజకులమయ్యామని పలువురు విద్యార్థులు తెలిపారు. గజమాలతో సత్కరించి శాలువాలు కప్పి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ లు కేతిరి వెంకట నరసింహారెడ్డి, విడపు శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాధవ రావు, భాగ్యరేఖ, ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ రామలింగ రెడ్డి, పలకల ఈశ్వర్ రెడ్డి, ఆదర్శన్ రెడ్డి, నరసింహ స్వామి, కిషన్ రెడ్డి, ఖైరున్నిసా బేగం, పరాంకుశం కరుణ శ్రీ, సుమ, సుకన్య, రావుల వేణు, మైకేల్, రాజేందర్, సమ్మిరెడ్డి, రవీందర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**సూర్య,,ఇల్లందకుంట**



ఇల్లందకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత శ్రీనివాస్ కుమార్తె నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమానికి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు హాజరై చిన్నారిని ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆరెల్లి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, టీపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ 32వ పుట్టిన రోజుని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో వారి పేరు మీద పూజా అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆరెల్లి రమేష్ మాట్లాడుతూ బాల్మూర్ వెంకట్ ఆయురోగ్యలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించాలని శ్రీ సీతారామచంద్ర స్వామిని కోరుచూ, వారికి ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ తరపున జన్మదిన శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ, కళ్లెం తిరుపతి రెడ్డి, మంకు ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ మధన్ రావు, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు బండి మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు వేముల సుధాకర్ రెడ్డి, కారట్ల మణి,గడ్డి శ్రీనివాస్,మర్రి వీరారెడ్డి, తోడేటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు

**సూర్య, ఇల్లందకుంట**




ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు రిసెప్షన్ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకు ల రాజేందర్, బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, ప్రభాకర్, పున్నం చందర్ రెడ్డి, మట్ట పవన్, శ్రీకాంత్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అడ్రియాల గనిలో కార్మికులు గైర్హాజరు అయితే కఠిన చర్యలు

**-ఏ.ఎల్.పి కాలరి మేనేజర్ పెంచాలయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో కార్మికులు గైర్హాజరు అయితే కఠిన చర్యలు ఏ.ఎల్.పి కాలరి మేనేజర్ హస్తి.పెంచాల య్య అన్నారు. ఈ మేరకు గని ఆవరణలో నోటీసు బోర్డు పై గైర్హాజరు అయితే తీసుకునే చర్యలను నోటీసు అంటించారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఉద్యోగులకు తెలియజేయునది ఏమనగా సర్క్యులర్ రెఫ్ నెం: సీ.ఆర్.పీ/పి ఈ.ఆర్/ఐ.ఆర్/డి /1252, తేదీ: 23.10 2025 ద్వారా పైన తెలిపిన సర్క్యులర్ ఆధారంగా ఈ వివరాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి నెలకు 16 మస్టర్లు (అండర్ గ్రౌండ్) /20 మస్టర్లు (సర్ఫేస్) కలిగి ఉండాలి లేని యెడల కౌన్సిలింగ్ కి హాజరు కావాల్సి ఉంటుంది. ఏడాది క్యాలెండర్ జనవరి-డిసెంబర్ లో 150 మస్టర్లు లేనటువంటి ఉద్యోగులకు చార్జ్ షీట్ ఇవ్వబడునని తెలియజేయడం జరిగింది. ఇంతకుముందు 100 మస్టర్లుగా ఉన్నటువంటి షరతు 150 మస్టర్స్ లకు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

## ఉపాధి పొందుతే...ఆ సంతోషమే వేరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళలు స్వశక్తి మీద నిలబడి ఉపాధి పొందుతే ఆ సంతోషమే వేరుగా ఉంటుంది. రామగిరి మండలం, కలవచర్ల గ్రామానికి చెందిన ఉమ్మనవేన మంజుల స్థానికంగా ఆర్.ఎస్.కె ఆపన్నహస్తం ద్వారా కుట్టు శిక్షణలో ఉపాధి పొందింది. ఆర్.ఎస్.కే నిర్వాకులు రేండ్ల శారద కుమారస్వామి నిర్వహిస్తున్న మహిళా స్వయం సాధికారత కేంద్రంలో మహిళలకు స్వయం ఉపాధిలో మంజుల 10 రోజుల్లో రూ.2,440/- ఉపాధి పొందారు.

## సానుభూతిని చాటుకున్న రిటైర్ మెంట్ సంఘం

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేసి రిటైర్ మెంట్ అయిన పంజాల మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణాల వలన మృతి చెందారు. వారి కుటుంబానికి హుజురాబాద్ రిటైర్ మెంట్ ఉద్యోగుల సంఘం తరపున తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆర్థిక సహాయం అందించారు. సంఘం అధ్యక్షులు మార్తా రవీందర్, కార్యదర్శి పి.ఎల్. రావు, కోశాధికారి ముంజల రాజేశం తదితరుల ఆధ్వర్యంలో మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా రిటైర్ మెంట్ సంఘం సభ్యులు ఏకమై సేకరించిన పదివేల రూపాయల నగదు, 25 కిలోల బియ్యం బస్తాను మృతుడి కుటుం బానికి అందజేశారు. ఈ సందర్భంగా ?సంఘం సభ్యులు మాట్లాడుతూ... కష్టకాలంలో తోటి ఉద్యోగి కుటుంబానికి అండగా నిలబడాల్సిన బాధ్యత తమపై ఉందని, ఈ స్వల్ప సహాయం వారికి కొంత వరకు ఉపశమనం కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్‌లో ప్రచారంలో జైపాల్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్ లో హుజురాబాద్ కు చెందిన జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి జయపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ప్రచారం నిర్వహి స్తున్నారు. స్థానిక కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి వివరిస్తున్నట్లు, అధిష్టానం సూచనల మేరకు తాము కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నట్లు వారు తెలిపారు.



# వివోఏల అక్రమాలపై అధికారుల దృష్టి

**- చర్యలకు సంకల్పం**

**సూర్య, శంకరపట్నం:**
శంకరపట్నం మండల కేంద్రంలో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది. తక్కువ వడ్డీ రుణాలు మంజూరు చేసి, మహిళా శక్తి సంఘాల ద్వారా గ్రామీణ మహిళలకు స్థిర ఉపాధి అందించాలనేది ప్రధాన లక్ష్యం. కానీ శంకరపట్నం మండలంలో కొందరు వీవోఏలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) ఈ లక్ష్యాన్ని వక్రీకరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలు, 1030 స్వశక్తి సంఘాలు, 38 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. ఇవి పర్యవేక్షించేందుకు 38 వివోఏలు, 4 సీసీలు (క్లస్టర్ కో ఆర్డినేటర్లు) ఉన్నారు. రుణాల మంజూరు సమయంలో వివోఏలు రూ. 500 నుంచి రూ. 1000 వరకు వసూలు చేస్తున్నట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఒక్కో వివోఏ పరిధిలో 15-30 సంఘాలు, 150-300 సభ్యులు ఉండటంతో వసూళ్లు భారీగా ఉన్నాయి. ఇటీవల ఓ గ్రామంలో వివోఏ తప్పుడు పత్రాలతో రెండు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న విషయం బయటపడడంతో బ్యాంకు అధికారులు విచారణ చేపట్టారు. మరో వివోఏ తప్పుడు ధ్రువపత్రాలతో లక్షల రుణం తీసుకుని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించినట్లు తేలింది. విచారణ తర్వాత రికవరి చర్యలు తీసుకున్నారు. కొన్నేళ్ల క్రితం రుణాల దుర్వినియోగం చేసిన మగ వివోఏ ఇప్పటికి పదవిలో కొనసాగుతున్నట్లు గ్రామస్థుల ఆరోపణలు ఉన్నాయి. దీంతో వివోఏ వ్యవస్థ పై ప్రజల నమ్మకం దెబ్బతింటోంది. ఈ సందర్భంగా ఏపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ వసూళ్ల పై దృష్టి సారిస్తామని, సమావేశాల ద్వారా అవగాహన కల్పిస్తామని, ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మొత్తంగా ఈ అక్రమాలు మహిళా సంఘాల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి. అధికారులు నిష్పాక్షిక విచారణ చేసి దోషుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జయప్రదంగా ముగిసిన శ్రీచైతన్య స్కాలర్షిప్ టెస్ట్

**- రికార్డుసంఖ్యలో విద్యార్థుల హాజరు**
**- విద్యార్థులకు శ్రీ చైతన్య అధినేత రమేష్ రెడ్డి అభినందనలు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్లో ప్రసిద్ధిగాంచిన ఇంటర్మీడియేట్ విద్యాసంస్థల ఐఐటి, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో తేది 02-11-2025 ఆదివారం రోజున నిర్వహించిన స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్-2025 రికార్డు సంఖ్యలో 12619 విద్యార్థులు నమోదు చేసుకోని హాజరయ్యారు. శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన పది కళాశాలలో ఈ పరీక్షను అత్యధిక నమోదు శాతంలో విజయవంతంగా నిర్వహించారు. పరీక్ష పై అత్యంత ఆసక్తిని కనబర్చి ఉత్సాహంగా అత్యధిక సంఖ్యలో వ్రాసిన విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి అభినందనలను, శుభాకాంక్షలను తెలియచేశారు. ఊహించని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో 12వేలకు పైచిలుకు విద్యార్థులు ప్రతిభా పరీక్ష హాజరు అయి ఉత్తర తెలంగాణా లో ప్రతిభా పరీక్ష పట్ల విద్యార్థులకు గల ఆసక్తికి నిదర్శనమని, అందుకుగాను చాలా సంతోషంగా ఉందని అనందం వ్యక్తం చేసారు.. విద్యార్థులను ప్రోత్సాహించిన తల్లిదండ్రులకు, పాఠశాల కరస్పాండెంట్లకు, అధ్యాపకులకు ప్రత్యేక కృత్ఞతలు తెలియచేశారు. ప్రతిభ, ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు ఉచిత, రాయితీలతో కూడిన నాణ్యమైన విద్యను ఐఐటి-జెఈఈ మేయిన్స్, నీట్ ఎప్సట్ శిక్షణతో కూడిన ఇంటర్మీడియట్ విద్యను కార్పోరేట్ స్థాయిలో అందంచాలనే ఉన్నత లక్ష్యంతో ఈ స్కాలర్ప్ టెస్ట్ నిర్వహించామని, ఈ పరీక్షలో ప్రతిభ, మార్కుల ఆధారంగా 100% ఉచిత విద్యను ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి లాప్టాప్, 2 నుండి 10 వరకు బహుమతులకు టాబ్స్, రివార్డులు అందజేస్తామని అన్నారు. ఈ పరీక్షలో హాజరైన విద్యార్థులందరకీ కూపన్లను అందజేసి, లక్కీ డ్రాలో వెలుబడిన మొదటి మూడు కూపన్ లకు ప్రోత్సాహక బహుమతులను స్మార్ట్ టీవి, సైకిల్, సెల్ఫోను లను అందించారు. మొదటి బహుమతి జి, వరిణి. జిల్లా పరిషత్ హై స్కూల్ ధర్మారం. రెండవ బహుమతి పి శ్రీనిధి టిఎస్ మాడల్ స్కూల్, హుస్నాబాద్, మూడవ బహుమతి మహియా మహ్మద్, కాకతీయ హైస్కూల్, కరీంనగర్ గెలుచుకోనగా రమేష్ రెడ్డి చేతుల మీదుగా వారు బహుమతులను అందుకోన్నారు. ఈ ప్రతిభ పరీక్ష ఫలితాలను విద్యార్థులకు 3 నుండి 4 రోజులలో ప్రకటించి తెలియ పరుచగలమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్యల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, శ్రీ చైతన్య కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియమ్, అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## మల్లన్నపల్లి - ఘన్ముకుల మధ్య కొత్త కల్వర్టు నిర్మించాలి

**- వీణవంక మండలంలో దెబ్బతిన్న కల్వర్టు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పరిధిలోని మల్లన్నపల్లి - ఘన్ముకుల గ్రామాల మధ్య ఓర్రెపై ఉన్న కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది. సుమారు 15 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కల్వర్టు, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిని, ప్రయాణానికి పూర్తిగా నిరుపయోగంగా మారింది. ప్రజల ఇబ్బందులు, తాత్కాలిక మరమ్మతులు, కల్వర్టు దెబ్బతినడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేకపోవడంతో ?మల్లన్నపల్లి గ్రామానికి చెందిన మండల గట్టయ్య అనే వ్యక్తి మానవతా దృక్పథంతో స్పందించారు. ?ఆయన తన సొంత ఖర్చులతో ఒక జేసిబి ని తెప్పించి, కల్వర్టు మార్గంలో ఏర్పడిన గుంతలను పూడ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. రైతులు, వాహనదారులు ఎదుర్కొంటున్న శాశ్వత సమస్యకు పరిష్కారం లభించాలంటే నూతన బ్రిడ్జి నిర్మాణం తక్షణావసరం అని, ఉన్నతాధికారులు వెంటనే ఈ అంశంపై దృష్టి సారించి, నూతన కల్వర్టు (లేదా బ్రిడ్జి) నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు, మండల గట్టయ్య కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**- ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**



ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నంగునూరులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడ్డప్పటికీ నియోజక వర్గానికి మూడు వేల అయిదువందల ఇండ్లు కట్టిస్తున్నామని అంతేగాక మిగిలిన అర్హత గల లబ్ధిదారులకు కూడా విడుతల వారీగా ఇండ్లు నిర్మించి ఇస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సాయిల్ల మౌనికా మహేష్ ఇంటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిల్ల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్, ముద్దసాని యాదగిరి, బత్తిని శ్రీనివాస్, కొత్తకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 5న జ్వాలా తోరణోత్సవం

**- అమ్మవారికి పల్లకి, ఉయ్యాల సేవలు, సహస్ర దీపారాధన**

**సూర్య కరీంనగర్**
కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 5 బుధవారం కరీంనగర్ నగునూర్ లోని దుర్గాభవానీ దేవాలయంలో జ్వాలాతోరణోత్సవం,అమ్మవారికి పల్లకి సేవ, సహస్ర దీపారాధన, ఉయ్యాల సేవలతోపాటు విశేష హారతి, ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్ తెలిపారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు ప్రాతులు కావాలని ఆయన కోరారు.

## కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, హుజురాబాద్**



కాజీపేటలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారని గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. వివిధ సంవత్సరాల విభాగాలలో కటాస్లో ఎస్కే సాదుల్లా బాబా, జున్ను,కావ్య, జి.నక్షత్ర, సిహెచ్ సాయి చరణ్, పి.సహస్ర, పి.నిసి, పి.కిరణ్, అమన్లకు గోల్డ్ మెడల్స్ సాధించారని తెలిపారు. కాగా 8 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల విద్యార్థులను కరాటే మాస్టర్ జలీల్ను పలువురు విద్యాభిమానులు, క్రీడాభిలాషులు అభినందించారు.

## జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్ బాల్ కు అఖిలేష్ ఎంపిక

**సూర్య కరీంనగర్**



కరీంనగర్లోని ఆల్ఫోర్స్ హైస్కూల్లో చదువుతున్న గాండ్ల అఖిలేష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ గేమ్ సెలక్షన్లో ఎంపికయ్యారు. ఫుట్ బాల్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో సెలెక్ట్ చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సెలక్షన్ లో ఫుట్ బాల్ ఆడారు. ఎవరైతే చాకచక్యంగా గోల్ చేసి ప్రతిభ కనబరిచిన వారిని సెలెక్ట్ చేశారు. అందులో భాగంగానే అఖిలేష్ను సెలెక్ట్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తర్వాత జోనల్ లెవెల్ సెలక్షన్స్ ఉంటాయని అక్కడ ఎవరైతే ప్రతిభను కనబరుస్తారో వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఫెడరేషన్ సభ్యులు చెప్పారు. సెలెక్ట్ అయిన ప్లేయర్స్ని ఫెడరేషన్ సభ్యులు అభినందించారు.

## డిగ్రీ కళాశాలకు బకాయిలు విడుదల చేయాలి

**సూర్య కొత్తపల్లి**
డిగ్రీ కళాశాలలకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలల బంద్కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుమల్ల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య - మానకొండూర్**
మానకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987-88 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మానకొండూరులోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగింది. పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు కార్యక్రమానికి హాజరై వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులందరినీ కలుసుకొని 37 సంవత్సరాలు గడిచిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా అందరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. 15 సంవత్సరాల వయసులో విడిపోయి అన్ని బాధ్యతలు ముగించుకొని మళ్లీ 75 మంది విద్యార్థినీ, విద్యార్థులను కలుసుకున్న అపూర్వ సంఘటనతో పూర్వ స్నేహితులు కళ్ళల్లో ఆనందభాష్పాలు వారి వారి అనుభవాలను భావోద్వేగంతో పంచుకున్నారు. ఆనందంగా తమ తమ కష్టసుఖాలు స్నేహితులతో పాలుపంచుకున్నామని తెలియజేశారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆడి పాడి నృత్యాలు చేశారు. అనంతరం అందరూ కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు వి.చంద్రారెడ్డి, కామాడీ మల్లారెడ్డి,కే. సత్యనారాయణ, జాలి మహేందర్ రెడ్డి,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ సంస్థ, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు మరో " ప్రజా పోరాటం "

**- ఆర్టీసీ ఆదాయం పై శ్వేత పత్రం ఇవ్వాలి... - ఆర్టీసీ భవిష్యత్తు అగమ్య గోచరం**

**- ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వమే నడపాలి - టిఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. థామస్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్:**

యాజమాన్యం కార్మికులపై చేస్తున్న ఒత్తిడితో తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారని, ఆర్టీసీ సంస్థ, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం త్వరలోనే అన్ని ప్రభుత్వ ఉద్యోగ సంఘాల, ప్రతిపక్ష పార్టీలతో కలిసి మరో ప్రజా పోరాటం చేస్తామని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ జేఏసీ కో కన్వీనర్ టి. థామస్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన పలువురు ఆర్టీసీ కార్మికులు, రిటైర్డ్ కార్మికులతో వారి సమస్యలపై సమావేశం జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గతంలో సంస్థ ప్రగతి కోసం కృషి చేసిన కార్మికులను ప్రస్తుత పరిస్థితుల్లో యాజమాన్యం చేస్తున్న తీవ్రమైన వేధింపుల వల్ల, నిర్బంధం వల్ల కార్మికులు తీవ్రమైన మానసిక, శారీరకమైన ఒత్తిడులకు లోనవుతున్నారని అన్నారు. కార్మిక చట్టం ప్రకారం 8 గంటల పాటు పనిచేయాల్సిన కార్మికులను ప్రస్తుతం 16 నుండి 21 గంటల పాటు పనిచేస్తూ గంటపాటు ఓటి మాత్రమే ఇస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ఆర్టీసీలోనే ఒక డ్రైవర్ రోజుకు 600 కిలోమీటర్లు బస్సు నడపాల్సిన దుస్థితి ఉందన్నారు. విశ్రాంతి లేని డ్యూటీలు ఉండడం వల్ల డ్రైవర్లు అలసిపోవడం, మానసిక ఆందోళనల వల్ల ఎక్కువ మంది విధి నిర్వహణలోనే మరణిస్తున్నారని అన్నారు. తెలంగాణలో మిగతా శాఖలో కన్నా ఆర్టీసీ లోనే హఠాత్తుగా మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడితే ప్రభుత్వ ప్రతిష్టను పెంచింది ఆర్టీసీ కార్మికులే అని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల వందకు పైగా ప్రయాణికులు ఉన్న బస్సులో టికెట్లు ఇవ్వడం ద్వారా పద్మవ్యూహంలో అర్జునుడిలా కండక్టర్ పరిస్థితి నెలకొంది అన్నారు.

**- ఆర్టీసీ ఆదాయం పై శ్వేత పత్రం ఇవ్వాలి...**

మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తర్వాత సంస్థకు కోట్లాది డబ్బులు ఇచ్చామని ప్రభుత్వం చెప్తుందని కానీ 650 కోట్లు ఇంకా సంస్థకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, ఆర్టీసీ ఆదాయం పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఆర్టీసీకి బడ్జెట్ లో కొంత డబ్బులను కేటాయించే వారని, కానీ కొత్త ప్రభుత్వం బడ్జెట్ లో డబ్బులు ఇవ్వడం లేదన్నారు. మహాలక్ష్మి పథకం పెట్టిన నాటి నుండి నేటి వరకు ఆర్టీసీకి ప్రభుత్వం ఇచ్చిన డబ్బులపై లెక్కలు తీయాలని, ప్రజలకు నిజా నిజాలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు బహిరంగంగా కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించి గెలిపించామని, కానీ ఆ పార్టీ మేనిఫెస్టో పేజి నెంబర్ 14 లో ఉన్న డిమాండ్ మాత్రం నేటికీ నెరవేర్చలేదన్నారు. మా సమస్యల పట్ల సీఎం రేవంత్ రెడ్డి గాని, రవాణా శాఖ మంత్రి గాని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లేదని, కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అన్నారు. 2021 పిఆర్సీ ని ఇప్పటి వరకు అమలు చేయలేదని, హయ్యర్ పెన్షన్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వం లో ఆర్టీసీని విలీనం చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలైనా ఆ మాటే మరిచిందన్నారు. యూనియన్లు ప్రారంభిస్తామని చెప్పి నేటికి కూడా యూనియన్లు ఇవ్వలేదని, ఆర్టీసీ మాజీ ఎండి. సజ్జనార్ కోసం యూనియన్ లను ఇప్పటికి ప్రభుత్వం అనుమతినివ్వకపోవడం దారుణం అన్నారు. తమ సమస్యల కోసం ఎన్నోసార్లు ఆర్టీసీ ఉన్నతాధికారులను కలిస్తే వేచి చూడాలని చెబుతున్నారని, కానీ రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో ఇక కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి ఓపిక పట్టలేమని అన్నారు.




**- ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే నడపాలి...**



ఎలక్ట్రికల్ బస్సులను కార్పొరేటు సంస్థలకు ఇవ్వకుండా ఆర్టీసీ సంస్థకే ఇవ్వాలని, వాటిని ప్రభుత్వమే నడపాలని థామస్ రెడ్డి డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయలు కార్పొరేట్ సంస్థలకు ఎలక్ట్రికల్ బస్సుల కోసం సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం వాటి వల్ల సంస్థ మనుగడనే ప్రశ్నార్థకమైందని అన్నారు. గతంలో 10 శాతం కన్నా ఎక్కువ హైర్ బస్సులు ఉంటే యూనియన్లు అడ్డుకున్నాయని, నేడు యూనియన్లు లేకపోవడం వల్ల ప్రభుత్వం ఇష్టా రీతిన వ్యవహరిస్తూ కార్పోరేటుకు అప్పచెప్పాలని చూస్తుందన్నారు. ఇలా ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేటు వారికి ఇస్తూ పోతే ఆర్టీసీ ప్రైవేటు పరం కాక తప్పదని అన్నారు. 2019 రవాణా బిల్లు లో ఉన్న విషయాలను నేటి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా రవాణా అస్తవ్యస్తంగా మారిందని, సుమారు రాష్ట్రంలో 7 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని అన్నారు. ఆర్టీసీ సంస్థ, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఇంతకాలం ప్రభుత్వానికి సమయం ఇవ్వడం జరిగిందని, కానీ ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఆలోచించడం లేకపోవడంతో త్వరలోనే అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఆర్టీసీ పరిరక్షణ మరో ప్రజా పోరాటం చేయక తప్పదని అన్నారు. కార్మికుల ప్రయోజనాలు సంస్థ కాపాడుకున్న తీవ్రమైన ఒత్తిళ్లు చేసిన ఓపిక పడుతున్న కార్మికులు యాజమాన్య నిర్బంధ విధానాలు మారకపోయిన, కార్మికుల కోర్కెలు ప్రభుత్వం తీర్చకపోయినా వారు ఉప్పెనల సంస్థ పరిరక్షణకు పోరాటం చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, టివిస్ సింగ్, సారయ్య, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుంతలమయం ..గుండెల్లో భయం

**సూర్య కోనరావుపేట**

గుంతలమయంగా మారిన రోడ్లతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టక పోవడంతో ఎదురుగా వచ్చే గుంతలను గుర్తించక ప్రమాదాల బారిన పడుతు న్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొలనూర్ నుండి చిన్న బోనాల రోడ్ గుంతమయంగా మారింది.అడుకో గుంత.. గజానికో గొయ్యిలా మారింది. గతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో.. ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చిన్న బోనాల రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు నరకయాతను అనుభవిస్తున్నారు. ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించాలంటే ప్రయాణీకులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది.ఎన్ని ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా ఈ ఒక్క రోడ్డు ను మరమ్మత్తు చేసిన దాఖలాలు లేవని కొలనూర్ ,చిన్నబోనాల గ్రామస్తులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ప్రధానంగా ఈ రోడ్డు మార్గం గుండా రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే గుంతల్లో పడి దవాఖానల పాలు కావాల్సిన దుస్థితి నెలకొంటుందని వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతల మయంగా మారిన చిన్న బోనాల రోడ్డును బాగు చేయాలని కొలనూర్ వాసులు జలగం అరవింద్ రావు,బొడ్డు స్వామి, ప్రశాంత్, పండిట్, కరుణాకర్ కోరుతున్నారు.



# కల్వర్టు ప్రమాదం...

**- ప్రయాణంలో ప్రాణాల అరచేతిలో...**

**- అధికారులు స్పందించాలని గ్రామస్తుల వేడుకోలు...**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బేతిగల్ – జగ్గయ్యపల్లి గ్రామాల మధ్య ఉన్న ఊర చెరువు సమీపంలో ఉన్న కల్వర్టు ప్రమాదకర స్థాయిలో శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 50 ఏళ్ల కిందట నిర్మించిన ఈ కల్వర్టు పూర్తిగా దెబ్బతినడంతో ఈ ప్రధాన దారి గుండా ప్రయాణించే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ?శిథిలమైన కల్వర్టు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించి కల్వర్టుకు మరమ్మతులు లేదా పునర్నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, ప్రయాణికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కన్న కొడుకే... వేధిస్తున్నాడు..!

**- ఓ కన్నతల్లి ఆవేదన**

**సూర్య, హుజురాబాద్**



మద్యం మత్తులో నానా బూతులు తిడుతూ... పెన్షన్ డబ్బులు కావాలంటూ కన్న కొడుకు వేధిస్తున్నాడు అంటూ... ఓ కన్నతల్లి ఆదివారం పోలీసులను ఆశ్రయించిన సంఘటన హుజురాబాద్ లో జరిగింది. హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన అస్మత్ బి అనే వృద్ధురాలు తన కొడుకు అజిత్ ఖాన్ పెన్షన్ డబ్బులు ఇవ్వాలంటే వేధిస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని, కన్న కొడుకు పెడుతున్న బాధల నుండి తనకు విముక్తి కలిగించాలని హుజురాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అస్మత్ బి కి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. భర్త ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ అయిన తర్వాత మృతి చెందడంతో ఆమెకు ఫ్యామిలీ పెన్షన్ వస్తుంది. ఇటీవల పెద్ద కుమారుడు మరణించాడు. చిన్న కుమారుడైన అజిత్ ఖాన్ ప్రతిరోజు తాగి వస్తు కన్నతల్లి అని చూడకుండా పెన్షన్ డబ్బులు తనకే ఇవ్వాలని నానా దుర్భాషలాడుతూ వేధిస్తున్నాడు. కొడుకు బాధ భరించలేక పోలీసుల వద్దకు వెళితే అక్కడికి కూడా వచ్చి ఇబ్బంది పెడుతున్నాడని, తనకు ఆరోగ్యం సరిగా లేక మందులకే డబ్బులు ఖర్చవుతున్నాయని, పెన్షన్ డబ్బుల కోసం కొడుకు పెట్టే టార్చర్ తట్టుకోలేక పోతున్నానని, తనను కొడుకు నుండి కాపాడాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నదాతకు చి"వరి"కి నష్టమే...!

**- ధాన్యం కుప్పలపై వానర దండు**

**- వానరాలతో రైతన్నకు ఆందోళన**

**సూర్య గంభీరావుపేట**

ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన ధాన్యం వానర దండుతో చి"వరి"కి అన్నదాతకు నష్టమే మిగులుతుంది. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కోతుల బెడతతో అన్నదాతలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతుల గుంపు కల్లాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని సైతం గింజలు వలచుకొని తినడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులను వెళ్లగొట్టడానికి పోతే దాడి చేసి గాయపరుస్తున్నాయని వాపోతున్నారు. నారు పోసినప్పటినుండి గింజ తయారయ్యే వరకు కంటిమీద కునుకు లేకుండా కష్టపడి పంట పండించిన రైతుకు అడవిలో అడవి పందుల బెడద కల్లాల్లో కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. వానరాలతో చి"వరి"కి తీవ్రంగా నష్టపోతున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# భారీ వర్షానికి తెగిపోయిన కట్టుకాలువ

- వరద ప్రవాహానికి 25ఎకరాల్లో కొట్టుకుపోయిన వరి పంట
- కట్టతెగడంతో పొలంలో ఇసుక మేటలు
- అధికారులు సర్వే చేసి పరిహారం చేయాలని రైతుల విజ్ఞప్తి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో గాగిరెడ్డిపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షం రైతులకు కన్నీరు మిగిల్చింది. గాగిరెడ్డిపల్లె సంగోజిపేట చెరువు మత్తడి ప్రవాహం ఊహించని విధంగా పెరగడంతో చెరువు కింద ఉన్న వరద ఉధృతికి కట్టు కాలువ మొత్తం తెగిపోయింది.ఒక్కసారిగా వరద ప్రవాహం పెరగడం మూలంగా 25ఎకరాల్లో భారీ నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుదగోని మధుసూదన్, బత్తిని రాజయ్య, మల్యాల శ్రీనివాస్‌కు చెందిన వ్యవసాయ బావులు సైతం ఈ వరద ప్రవాహానికి కూలిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.సుదగోని వీరస్వామి,మెరుగు వెంకటేశం,సుధగోని మధుసూదన్,మెరుగు అంజయ్య,మల్యాల శ్రీనివాస్, మల్యాల బిక్షపతి,బత్తిని స్వామి,గుడికందుల శ్రీనివాస్, మెరుగు సాంబయ్య,బత్తిని పరుశురాములు లకు చెందిన దాదాపు 25ఎకరాల్లో పంట వరదకొట్టుడుకు పూర్తిగా కొట్టుకపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.భారీ వర్షాలు కురిసి 5రోజులు గడిచిన అధికారులు ఎవరు తమను పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు అసహనం వ్యక్తం చేశారు. వరద కొట్టుడుకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లు కూడా రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం నష్టపరిహారంతో పాటు పొలంలోకి వచ్చిన ఇసుక మేటలను తొలగించేందుకు, కుడిపోయిన బావుల్లో పూటిక మట్టి తీసేందుకు ఆర్థిక సహాయం అందజేయాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గతంలో ఇలాగే గొలుసుకట్టు కాలువ తెగిపోవడంతో లక్ష యాభై వేల రూపాయలు అప్పు చేసి మరి పోయించడం జరిగిందని రైతులు తెలిపారు.నష్టపోయిన తమ పంట చేన్లను అధికారులు పరిశీలించి పరిహారం అందజేయాలని రైతులు దీనంగా వేడుకుంటున్నారు.

# రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

## - బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్

**సూర్య రామడుగు**



లిభారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధుర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని,ఒక బాధ్యత గల పదవిలో ఉండి కేంద్ర బలగాలను అవమంచిడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో తెలపాలని వారు అన్నారు.ప్రపంచ దేశాలు మెచ్చుకుంటే, ఐక్యరాజ్య సమితిలో పాకిస్థాన్ బతిలాడుకుంటే ఆపరేషన్ సింధుర్ గౌరవ కేంద్రంలోని నరేంద్రమోదీ అపారని,అటువంటి విధానాలను,కేంద్ర బలగాలను అవమంచిడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద దేశద్రోహం కేసు నమోదు చేయాలని వారు కోరారు.అర్మీ బలగాలకు,కేంద్ర ప్రభుత్వనికి,దేశ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ళ శ్రీకాంత్ గౌడ్,యువ మోర్చా మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్,సీనియర్ నాయకులు కట్ట రవీందర్, బద్ధం లక్ష్మారెడ్డి,మాదం శివ,బొజ్జ తిరుపతి,శేవెళ్ల అక్షయ్,సూదగోని మహేష్ గౌడ్,మామిడిపెల్లి రమేష్, మండల ఐటి సెల్ కో కన్వీనర్ మూల వంశీ,చేనేత సెల్ కన్వీనర్ వేముల రమేష్, బూత్ కమిటీ అధ్యక్షులు ఉత్తేమ్ కనుకరాజు,దైవల తిరుపతి గౌడ్,బుర్ర శ్రీధర్,మడికంటి శేఖర్,భూస మధు,ఉత్తేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా తులసీ దామోదర కళ్యాణం

**సూర్య కరీంనగర్**



పవిత్ర కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి పురస్కరించుకుని ఆదివారం రోజున సాయంత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ తులసి దామోదర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆలయ వేద పండితులు శాస్త్రోక్తకంగా, వేద మంత్రోచ్ఛారణలతో తులసి దామోదర కళ్యాణ మహోత్సవం నిర్వహించగా, కన్నుల పండుగగా సాగింది. వేడుకల్లో పాల్గొన్న అశేష మహిళా భక్తులు తులసి, ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి, దీపాలు వెలిగించారు. కార్తీక మాసంలోని క్షీరాబ్ది ద్వాదశి నాడు శ్రీ మహాశక్తి దేవాలయంలో నిర్వహించే తులసి దామోదర కళ్యాణం సంతానాభివృద్ధి, ప్రశాంతమైన కుటుంబ జీవితాన్ని ప్రసాదిస్తుందని ఇక్కడి వచ్చే మహిళా భక్తుల విశ్వాసం.కళ్యాణం సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనం అందించి, పెళ్లి తలంబ్రాలను భక్తులకు ఇచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ప్రచార జోరు!

**సూర్య కోనరావుపేట**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొలనూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు బూత్ నం.211లో ఆదివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు, ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు సందర్భంగా మల్యాల మండలం మానాల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నలువాల సంజీవ్ కాంగ్రెస్ నాయకులు మరాటి బుచ్చిరెడ్డి పొన్నం శంకర్ గౌడ్ శ్రీనివాస్ శ్రీధర్ గౌడ్ మల్లేశం ముత్తయ్య కొమురయ్య చిన్నయ్య రమేష్ శేఖర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా దేశ నిర్మాణంలో భాగం కావాలి

### - బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ

**సూర్య కోనరావుపేట**



యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా దేశ నిర్మాణంలో భాగం కావాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలం వట్టిమల్లలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్ నిర్వహించిన ఆంటీ డ్రగ్స్ అవగాహన వాలీ బాల్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.విజేత జట్లకు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి తో కలిసి ఆయన బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డ్రగ్స్ యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తోందని పేర్కొన్నారు. క్రీడలు మాత్రమే జీవితంలో క్రమశిక్షణ, ధైర్యం, దిశ నిస్తాయన్నారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండా శ్రీకాంత్, కదర్ల వికాస్, జెట్టి విజయ్, అభిషేక్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్లో గల ఓవెల్స్ పాఠశాలలో తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను నిర్వహించారు. ఇందులో సుమారు 50 మంది బాల,బాలికలు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనపరిచి బెల్ట్ లను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై బెల్ట్ పరీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాష్టర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేటి సమాజంలో ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది ముఖ్యంగా బాలికలకు,మహిళలకు ఇది తప్పనిసరిగా అవసరమైనటువంటి యుద్ధ విద్య. తైక్వాండో రిజర్వేషన్ కలిగిన గేమ్ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు సహాయకరంగా ఉంటూ ఈ ఆటను నేర్పించాలని తెలిపారు.ఇందులో కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్.సంతోష్, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.సతీష్ కుమార్,సిరిసిల్ల కోచ్ శ్రీనివాస్ అలాగే కోచ్‌లు, రమేష్, కరుణాకర్, ఇన్స్ట్రక్టర్ శ్రీనిధి, పార్థు, విహన్ రావ్, శ్రీకృతి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారని సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి రాజేందర్ తెలియచేశారు.

## లోక్ సత్తా నరెడ్ల శ్రీనివాస్ జయంతి

**సూర్య కరీంనగర్**




అవినీతికి వ్యతిరేకంగా పోరాడిన ఏకైక యోధుడు, లోక్ సత్తా ఉద్యమ సంస్థ, కరీంనగర్ వినియోగదారుల మండలి, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ, ఇతర సామాజిక సేవా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ 73వ జయంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఫిల్మ్ భవన్లో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా, లోక్ సత్తా ఉద్యమ బాద్యులు, ఇతరులు ఫిల్మ్ భవన్ ఆవరణలోని నరెడ్ల శ్రీనివాస్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజ అభ్యున్నతికి, అవినీతికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటానికి శ్రీ శ్రీనివాస్ చేసిన సేవలను పాల్గొన్నవారు గుర్తు చేసుకున్నారు. కరీంనగర్ జిల్లాలో యుబిఐ సీనియర్ మేనేజర్, ఇళ్ల నిర్మాణం, విద్యా రుణాలు, ఇతర ఆర్థిక సహాయంలో అనేక మందికి సహాయం చేశారు.ప్రభుత్వం, ఇతర రంగాలలో జరిగిన అవకతవకలను ప్రశ్నించడంలో మొదటి స్థానంలో నిలిచిన గొప్ప నాయకుడిని తెలంగాణ రాష్ట్రం కోల్పోయిందని వారు అన్నారు. కోవిడ్ రెండవ దశలో ఫిబ్రవరి 15, 2021న శ్రీనివాస్ మరణించారని గుర్తుచేసుకోన్నారు.లోక్ సత్తా, ఫిల్మ్ సొసైటీ, కెసిసి నాయకులు ఆర్ చంద్ర ప్రభాకర్, వరాల మహేష్, సయ్యద్ ముజాఫర్, ప్రకాష్ హెూల్ల, లక్ష్మీ గౌతమ్, ఎం గంగాధర్, ఓపీ రఘురాం, రుద్ర శంకరయ్య, సింగు లక్ష్మీనారాయణ, వెంకటపతి, లక్ష్మారెడ్డి, మహేందర్, టి అరుణ్, మనోహర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ప్రణవ్ బాబు

**సూర్య వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదివారం వీణవంక మండలంలోని గంగారం గ్రామంలో ఆలేటి మహేందర్ రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం ఎలబాక, గంగారం గ్రామాలలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేశారు.దెబ్బతిన్న పంటలను తక్షణమే సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించడం జరిగింది. మార్గ మధ్యలో గంగారం, కిష్టం పేట గ్రామాలలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచు లు గంగాడి తిరుపతి



రెడ్డి, పుల్లూరి కుమార్, మార్కెట్ డైరెక్టర్ సతీష్ నాయకులు చదువు జైపాల్ రెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్ రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.